క్లుప్తంగా

కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



జగ్గయ్యపేటఅర్బన్: పట్టణంలోని కాకతీయ సేవాసమితి వారి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పలువురు మహిళలు పాల్గొన్నారు. భోగి మంటలు వేసి సంబరాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అంగన్‌వాడీ డ్వాక్రా సాధికార సంస్థ అధ్యక్షురాలు ఆచంట సునీత పాల్గొని బహుమతులను అందజేశారు.

వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు



నందిగామ టౌన్: మండలంలోని పలు వైష్ణవాలయాల్లో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ మహోత్సవాలలో భాగంగా శనివారం కూడారవల్లి ఉత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. పట్టణంలోని సీతారామాంజనేయ స్వామి వారి ఆలయంలో ఆండాళ్ గోష్ఠి సభ్యుల ఆధ్వర్యంలో గోదా సమేత కృష్ణమూర్తి స్వామి వారికి విశేష అర్చనలు, భగవత్ రామానుజ స్వామి వారి పల్లకి సేవ, 108 వెండి గంగాళాలలో ప్రత్యేకంగా తయారు చేసిన పాయసాన్ని నివేదించారు. ఆలయ అర్చకులు దివి వెంకట రత్నమాచార్యులు వైఖానస సంప్రదాయ పద్ధతిలో పూజలు చేశారు. అనంతరం ఆండాళ్ గోష్ఠి సభ్యులు తిరుప్పావై పారాయణ, భక్తి గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



కృత్తివెన్ను: మండలంలోని మునిపెడ గ్రామసమీపంలో 216 జాతీయ రహదారిపై ఓవ్యాన్, మోటార్‌సైకిల్‌ను ఢీకొన్న ఘటనలో ద్విచక్రవాహనదారుడు మృతి చెందాడు. కృత్తివెన్ను ఎస్‌ఐ పైడిబాబు కథనం మేరకు మండలంలోని పల్లెపాలెం పంచాయతీ పెన్నుమదిబ్బ గ్రామానికి చెందిన తిరుమలశెట్టి ప్రభాకరరావు (60) తన ద్విచక్రవాహనంపై బంటుమిల్లి వెళ్తుండగా మునిపెడ సమీపంలో ఎదురుగా వస్తున్న వ్యాన్ ఢీ కొట్టింది. ఈఘటనలో ప్రభాకరరావు తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఈమేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం ప్రభాకరరావు మృతదేహాన్ని, ఆయన బంధువులకు అప్పగించినట్లు వివరించారు.

ప్రజల గుండెల్లో నుంచి జగన్ పేరు తీసేయలేరు

వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తన్నీరు నాగేశ్వరరావు, పార్టీ నాయకులు

జగ్గయ్యపేట అర్బన్: రాజకీయ దురుద్దేశంతో పేపర్ల మీద పేరు మార్చవచ్చునేమో గానీ పేద ప్రజల గుండెల్లో ఉన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేరును మాత్రం మార్చలేరని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులతో కలసి ఆయన మాట్లాడారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా పేదవాని సొంతింటి కల నిజం చేసేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాలనలో నవరత్నాలలో ఒకటిగా రాష్ట్రంలో 17 వేల జగనన్న కాలనీలు ఏర్పాటుచేసి, 33 లక్షల మందికి ఒకేసారి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణానికి కృషి చేశారని తెలిపారు. ఆ కాలనీలలో అర్బన్ హెల్త్ సెంటర్లు, స్కూళ్లు, రోడ్లు, పార్కులు, వీధిలైట్లు, తాగునీటి సౌకర్యాలు కూడా ఏర్పాటుచేసి ఏకంగా ఊళ్లనే నిర్మించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం దానిని జీర్ణించుకోలేక ఆ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పించకుండా ఉండటమే కాకుండా, ఇప్పుడు జగనన్న కాలనీల పేర్లు మార్చి పీఎంఏవై ఎన్టీఆర్ నగర్ అని జీవో తీసుకురావడం బాధాకరమన్నారు. ఇది ఎవరో కన్న బిడ్డకు పేరు పెట్టడంలా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ జీవోను వెంటనే వెనక్కు తీసుకోవాలని, లేని పక్షంలో భోగి మంటల్లో జీవో కాపీని తగులబెడతామని హెచ్చరించారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మార్కపూడి గాంధీ, పట్టణ అధ్యక్షుడు వట్టెం మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజున్నీసా ఫిరోజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠరావు, జిల్లా కార్యదర్శి వేముల మల్లేశ్వరరావు, రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకుడు బద్దూనాయక్, విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం డైరెక్టర్ నంబూరి రవి, రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బత్తుల రామారావు, ట్రేడ్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడు డేరంగుల శ్రీను, బలుసుపాడు సర్పంచ్ సూరిబాబు, ఏఎంసీ మాజీ డైరెక్టర్లు పింగళి నర్సింహరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



వడ్డే ఓబన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తన్నీరు నాగేశ్వరరావు, వడ్డెర సంఘ నాయకులు

జగ్గయ్యపేటఅర్బన్: స్వాతంత్య్ర సమర యోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు శనివారం స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వడ్డెర సామాజికవర్గ నేతలతో కలిసి తన్నీరు నాగేశ్వరరావు ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆనాటి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి ముప్పు తిప్పలు పెట్టిన తొలి తరం స్వాతంత్య్ర సమరయోధుడు వడ్డే ఓబన్న అని, ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి సర్వ సైన్యాధిపతిగా పనిచేశాడని చెప్పారు. ఆయన త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి యేటా జనవరి 11 వ తేదీన వడ్డే ఓబన్న జయంతి వేడుకలు జరుపుకొంటున్నామని తెలిపారు. వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఓబన్న సాగించిన ఉద్యమాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు వట్టెం మనోహర్, రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బత్తుల రామారావు, రాష్ట్ర ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మార్కపూడి గాంధీ, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజున్నీసా ఫిరోజ్, పార్టీ ట్రేడ్ యూనియన్ నాయకుడు డేరంగుల శ్రీను, గుంజా హుస్సేన్, విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం డైరెక్టర్ నంబూరి రవి, రాష్ట్ర ఎస్టీసెల్ నాయకుడు బద్దూనాయక్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠరావు, జిల్లా కార్యదర్శి వేముల మల్లేశ్వరరావు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

వడ్డీ వ్యాపారిది కిరాయి హత్యా?

- ఆస్తి కోసం ఇంటి సమీపంలోని వ్యక్తే హత్య చేయించాడా..
- హత్యా వ్యవహారం బంధువుల్లో ఒకరికి ముందే తెలుసా?
- పోలీసుల దర్యాప్తులో వెలుగుచూస్తున్న ఆయా అంశాలు



అడపాల రవి (ఫైల్)

కోనేరుసెంటర్: మచిలీపట్నంలో కలకలం రేపిన వడ్డీ వ్యాపారి అడపాల రవి కుమార్ హత్యకేసుకు సంబంధించిన దర్యాప్తు అనేక మలుపులు తిరుగుతోంది. ఈ కేసులో పోలీసులు సైతం అవాక్కయ్యే వాస్తవాలు వెలుగు చూస్తున్నట్లు సమాచారం. ఈహత్యకు వివాహేతర సంబంధమే కారణమని భావించగా, పోలీసులు కేసును లోతుగా దర్యాప్తు చేస్తున్న కొద్దీ అవాక్కయ్యే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.. చిలకలపూడికి చెందిన వడ్డీ వ్యాపారి అడపాల రవికుమార్ (50) కోట్లాది రూపాయల ఆస్తులు కలిగి ఉన్నాడు. కుటుంబ కలహాల కారణంగా భార్య అతనికి దూరంగా ఉంటుండగా కుమార్తె ధాత్రి, ఆమె అమ్మమ్మ కలిసి నివాసం ఉంటున్నారు. అయితే రవి ఇంటికి సమీపంలో ఉండే ఓ యువకుడు అతని కుమార్తెతో పరిచయం పెంచుకునేందుకు ప్రయత్నిస్తుండగా, రవి అతని ఆటలు సాగనివ్వలేదు. దీంతో రవిని ఎలాగైనా అడ్డు తొలగించి కుమార్తెతోపాటు కోట్లాది ఆస్తిని కాజేయాలని భావించిన సదరు యువకుడు, నవీన్ మిట్టల్‌కాలనీకి చెందిన ఓ ట్యాక్సీడ్రైవర్ మధ్యవర్తిత్వంతో ఓ లారీడ్రైవర్ ద్వారా రవిని హత్య చేయించేందుకు రూ.3లక్షలకు కిరాయి కుదుర్చుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలినట్లు తెలిసింది.

మూడు నెలలుగా హత్యకు ప్లాన్..

ఒప్పందం ప్రకారం సదరు యువకుడు, లారీడ్రైవర్‌కు దశలవారీగా లక్షకుపైగా నగదు ఇచ్చారు. హత్యానంతరం మిగిలిన మొత్తం చెల్లించేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒప్పందం మేరకు వడ్డీవ్యాపారి రవిని హత్య చేయించేందుకు హంతకులు మూడునెలలుగా అతన్ని వెంబడిస్తున్నారు. పోలీసులకు అనుమానం రాకుండా యాక్సిడెంట్ రూపంలో రవిని చంపేందుకు పలుమార్లు యత్నించారు. ఈక్రమంలో వారం రోజుల కిందట మద్యంమత్తులో హతుడు రవి ఇంటికి వెళ్తుండగా రాత్రి 11.30 గంటల సమయంలో అతనిని అనుసరించిన లారీడ్రైవర్, మరో ఇద్దరు వ్యక్తులు పరాసుపేట సెంటర్‌కు సమీపంలో కారుతో గుద్ది చంపేందుకు ప్రయత్నించిన విషయం పోలీసుల దర్యాప్తులో వెలుగుచూసింది. కారు ఢీకొన్న సంఘటనను బంధుమిత్రులతో కలసి విశ్లేషించుకున్న అనంతరం ప్రాణాలు తీసేటంత శత్రువులు లేరని భావించిన రవి యథావిధిగా తనకార్యకలాపాల్లో నిమగ్నం కాగా, ఈనెల 8వ తేదీ అర్ధరాత్రి రవిని అతని ఇంటి ముందే హంతకులు కత్తులతో దారుణంగా పొడిచిచంపారు.

పోలీసు దర్యాప్తుపైనా అనుమానాలు..

ఇదిలా ఉండగా ఈ కేసుకు సంబంధించి పోలీసులు చేపట్టిన దర్యాప్తులోనూ అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ కేసును పక్కదోవ పట్టిస్తూ హంతకులు శిక్ష నుంచి తప్పించుకునేందుకు వీలు కల్పించేలా పోలీసులు వ్యవహరిస్తున్నారంటూ మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు. అందుకు మృతుని కుమార్తెనే పావుగా ఉపయోగించి హంతకులకు కొమ్ముకాసేలా వ్యవహరిస్తున్నారని భావిస్తున్నారు. రవిని హత్య చేయడంలో పైనలుగురితోపాటు మరో కీలకమైన వ్యక్తి హస్తం ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసు దర్యాప్తుపై ఉన్నతాధికారులు దృష్టిసారించి రవి హత్యకు సంబంధించి విచారణ సజావుగా జరిగేలా చూడటం ద్వారా బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన కారు

ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి



కృత్తివెన్ను: ఆగిఉన్న లారీని కారు ఢీకొట్టిన ఘటనలో కృత్తివెన్ను మండలం అడ్డపర్రకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మృతిచెందిన చెందారు. మృతుల బంధువుల కథనం మేరకు..వివరాల్లోకి వెళితే..కృత్తివెన్ను మండలం సీతనపల్లి పంచాయతీ అడ్డపర్రకు చెందిన కరింశెట్టి బాలనాగేశ్వరరావు కుటుంబం రెండేళ్లుగా ఉండే పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో నివాసముంటున్నారు. బాలనాగేశ్వరరావు కుమారులు మధు, శివన్నారాయణ, చిన్న కోడలు దివ్యతేజశ్విని, కుమార్తె ప్రసన్న, అల్లుడు ప్రసాద్, చిన్నకుమారుని అత్త కలసి అన్నవరం వెళ్తున్నారు. వీరు ప్రయాణిస్తున్న కారు కాకినాడ జిల్లా శంఖవరం మండలం కత్తిపూడి వద్ద శనివారం తెల్లవారుజామున ఆగిఉన్న లారీని వేగంగా ఢీ కొట్టింది. ఈఘటనలో నాగేశ్వరరావు కుమారుడు శివన్నారాయణ, కోడలు దివ్యతేజశ్విని, అల్లుడు ప్రసాద్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందారు. మిగిలినవారు తీవ్రగాయాలతో శంఖవరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ప్రమాదంలో మృతిచెందడంతో అడ్డపర్రలో విషాదఛాయలు అలుముకున్నాయి.

నామమాత్రంగా బరుల తొలగింపు



క్యాసినోకు ఏర్పాటు చేసిన టెంట్‌ను తొలగించకుండా వంట షామియానాను తొలగిస్తున్న పోలీసులు

కంచికచర్ల: కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామంటూ ఆర్భాటంగా ప్రకటనలివ్వడమే తప్ప ఆచరణలో అధికారులు తూతూ మంత్రంగా వ్యవహరిస్తున్నారు. మండలంలోని గండేపల్లిలో శనివారం పోలీసుల నిర్వాకమే ఇందుకు నిదర్శనం. కంచికచర్ల మండలం గండేపల్లి మామిడితోటలో కోడి పందేలు నిర్వహించేందుకు బరులు సిద్ధం చేశారు. క్యాసినో ఏర్పాటు చేసేందుకు కూడా భారీగా పందిళ్లు వేశారు. అయితే ఈ విషయం డ్రోన్ సాయంతో తెలుసుకున్న ఎస్‌ఐ, రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి వెళ్లి కేవలం వంటకు ఏర్పాటు చేసిన షామియానా మాత్రం తొలగించి ముక్కు ముఖం తెలియని వ్యక్తికి నామమాత్రపు నోటీసు ఇచ్చారు. ఈ విషయం గురించి డీటీ మానసను వివరణ కోరగా కోడిపందేలు నిర్వహిస్తున్న సమాచారం తెలుసుకున్నామని, సంఘటనా స్థలానికి వెళ్లి బరులకు ఏర్పాటు చేసిన కర్రలను తొలగించామని, క్యాసినోకు ఏర్పాటు చేసిన టెంట్లు, షామియానాను తొలగించామని చెప్పారు.

అమ్రితసాయి, మిక్ కళాశాలల్లో సంక్రాంతి సంబరాలు



పరిటాల అమ్రితసాయి ఇంజినీరింగ్ కళాశాలలో కోలాటం ఆడుతున్న విద్యార్థినులు



కంచికచర్ల మిక్ ఇంజినీరింగ్ కళాశాలలో రంగవల్లుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

కంచికచర్ల: స్థానిక మిక్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ, మండలంలోని పరిటాల అమ్రిత సాయి ఇంజినీరింగ్ కళాశాలల్లో శనివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించినట్టు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ టి.వంశీకిరణ్, డాక్టర్ ఎం.శశిధర్ శనివారం తెలిపారు. ముందుగా అమ్రితసాయి కళాశాలలో కళాశాల కరస్పాండెంట్ కె.రామ్మోహనరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. మిక్ కళాశాలలో సీఈఓ డి.పాండు రంగారావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉమెన్ ఎంపవర్‌మెంట్ ఆధ్వర్యంలో రంగవల్లులు, మెహిందీ, గాలిపటాల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. అమ్రితసాయి ఇంజినీరింగ్ కళాశాలలో గంగిరెద్దుల విన్యాసాలు, కోటాలం ప్రదర్శన జరిగాయి. కార్యక్రమంలో అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

హాకీ జిల్లా జట్టు ఎంపిక

విజయవాడస్పోర్ట్స్: రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ బాల బాలికల హాకీ పోటీలకు ప్రాతినిధ్యం వహించే జిల్లా జట్టును ఎన్టీఆర్ జిల్లా హాకీ సంఘం కార్యదర్శి కె.రాజశేఖర్ ప్రకటించారు. సింగ్‌నగర్‌లోని స్టేడియంలో శనివారం నిర్వహించిన ఎంపిక పోటీల్లో అత్యుత్తమ క్రీడా నైపుణ్యం ప్రదర్శించిన జగన్, ఇర్ఫాన్, సుభాష్, సూర్య, యశ్వంత్, విక్రమ్, ప్రవీణ్, నిఖిలేష్, శ్రీవికాస్, గోవర్ధన్, చైతన్య, వరుణ్, మైకేల్, అబ్దుల్ ఖాదర్, హర్షగౌతమ్, మణికంఠ, శ్రీకాంత్‌లను బాలుర జట్టుకు ఎంపిక చేశారు. బాలికల జట్టుకు పల్లవి, లౌఖ్య, సలోమి, ఓంకారి, లావణ్య, గీతిక, అక్షర, మమత, సిరి, టి.వర్షిణి, పి.వర్షిణి దియాన్షిణి, బ్లెస్సీ, లావణ్య, లావణ్య, బేబి, ప్రిస్కిల్లా, హాసిని ఎంపికైనట్లు రాజశేఖర్ వివరించారు. బాలుర జట్టు ఈ నెల 17 నుంచి 19వ తేదీ వరకు మదనపల్లెలో, బాలికల జట్టు ఈనెల 27 నుంచి 29వ తేదీ వరకు అనంతపురంలో జరిగే రాష్ట్ర పోటీల్లో పాల్గొంటుందని వివరించారు. ఇరు జట్లకు జై భారత్ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.శ్రీనివాసరావు, ఎస్.దేవిపవన్‌కుమార్, కోశాధికారి ఎస్.ఎస్.జ్యోతి జెర్సీలను అందజేశారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాల్సిందే

విజయవాడస్పోర్ట్స్: ద్విచక్ర మోటరు వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాల్సిందేనని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు ఆదేశించారు. జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యాన నగరంలోని ఏఆర్ గ్రౌండ్స్‌లో సంక్రాంతి సంబరాలను శనివారం నిర్వహించారు. నగరంలోని అన్ని కూడళ్లలో ఏఐ టూల్‌తో పరిశీలిస్తున్నామని, హెల్మెట్ ధరించకుండా వెళ్లే వారి సంఖ్య బహిర్గతం అవుతుందన్నారు. హెల్మెట్ నిబంధనలను అతిక్రమించిన పోలీసులపైన కూడా కేసులు రాస్తున్నామన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■ శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940

REAL ESTATE

■ గొల్లపూడి, రాయనపాడు, కంచికచర్ల పరిసర ప్రాంతాలలో వెంచర్లలో గల ప్లాట్లు, కమర్షియల్, అపార్ట్‌మెంట్స్, పొలాలు అమ్మదలచిన వారు సంప్రదించండి ✆ 92469 61688

■ గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్, ఇన్నర్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ,మంగళగిరి,తాడికొండ,రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచిన వారు సంప్రదించండి 9948779955

FLAT FOR SALE

■ కానూరులో, PVP సిద్ధార్థ కాలేజీ & క్యాంపస్ ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర శ్రీ మహేశ్వర టవర్స్‌లో E/F, 2 BHK (1300 S.ft) ఫ్లాట్ 43 లక్షలకు అమ్మకం, 5th ఫ్లోర్, లిఫ్ట్, Car పార్కింగ్, జనరేటర్ కలదు. 4 yrs old. ✆ 98661 49659

■ సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, మారుతీ కార్ల షోరూం వెనుక, షిర్డిసాయి హైట్స్‌లో 4th ఫ్లోర్, E/F, W/F ఫుల్లీ ఫర్నిష్డ్ 3 BHK రెండు ఫ్లాట్స్ (టోటల్ ప్లింత్ 1431 చ.అ) Ready to Occupy. Price 53 Lakhs. ✆ 98492 42413

■ కానూరు, గౌరీశంకర్ నగర్‌లో 1300 S.ft. 2 BHK, 1700 S.ft. 3 BHK డీలక్స్ ఫ్లాట్స్, లిఫ్ట్, కార్ పార్కింగ్, 100% బ్యాంక్ లోన్‌తో గృహప్రవేశమునకు సిద్ధముగా వున్నవి. ✆ 76719 22845

PLOT FOR SALE

■ VJA పోరంకి వెంకటాపురం, సీతాపురం, AVM కాలనీల్లో 240, 260 చ.గ, & పెనమలూరు హరిపిల్లు వెంచర్‌లో 183, 335, 368, 550 గ. ఇండ్ల మధ్య CRDA ప్లాట్లు కలవు ✆ 92464 73929

■ సంక్రాంతి ఆఫర్ : "8 గ్రా॥ గోల్డ్ ఫ్రీ". వేగంగా అభివృద్ధి చెందుతున్న కంచికచర్ల - అమరావతి ORR కి 200 మీ॥ వ దగ్గర 60 అ॥ రోడ్డుకు, ఇళ్ళ ప్రక్కన CRDA వెంచర్, స్పాట్ రిజి. ఫోన్ : 73372 04349

■ హైదరాబాద్, హయత్‌నగర్, పసుమాముల, పెద్ద అంబర్‌పేట్,కోహెడ,జన చైతన్య,బాటా సింగారం, శ్రీమిత్ర, గ్రీన్ సిటీలో ప్లాట్లు అమ్మ/కొన బడును. నో బ్రోకర్స్. 9666912111, 9553973999

■ కంచికచర్ల (మం) గండేపల్లిలో ఇళ్ళ మధ్యలో స్థలము అమ్మకము చ.గ.18 రేటు 4000 చ.మీటర్ల పొలములు స్థలములు అమ్మాలన్నా కొనాలన్నా ఫోన్ నం. 9392323416

TOLET COMMERCIAL

■ నున్న మెయిన్ రోడ్డు ప్రక్కన 60 KVA కరెంటుతో 10000 చదరపు గజాల షెడ్డు గోడౌన్స్‌కు, పరిశ్రమలకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర : ✆ 83176 49046, 97019 20222

COMMERCIAL SPACE FOR SALE

■ కమర్షియల్ బిల్డింగ్: అమ్మకం 1700 చ॥గ॥ స్థలము విత్ OC 19000 S.Ft 1st & 2nd ఫ్లోర్స్ కలిపి స్టిల్ట్ పార్కింగ్ 9000 S.Ft., 2 లిఫ్ట్‌లతో విజయవాడ అయోధ్య నగర్ ఒల్డ్ రాఘవేంద్ర థియేటర్ సంప్ర: 9292952999

SERVICES

■ విద్యాసంస్థల అభివృద్ధి కొరకు స్థిరాస్తి హామీ (Deposit of Title Deed of Memorandum) పై దీర్ఘకాలిక లోన్ 10% సాలుసరి చక్రవడ్డీకు కావలెను. ప్రతి నెలా వడ్డీ చెల్లించబడును. బెజవాడ రాజారావు హైస్కూల్, అరవింద వీధి, విద్యాధరపురం, VJA-12. ✆ 89859 17897, 94402 80263.

WANTED

■ విజయవాడ సిటీ & తాడేపల్లి పరిసర ప్రాంతాలలో సెక్యూరిటీ గార్డ్స్, హౌస్‌కీపర్స్, టెలికాలర్స్, మార్కెటింగ్ & ఫీల్డ్ ఆఫీసర్ కావలెను. ✆ 99595 95903 పార్ట్ టైమ్ సె॥ గార్డ్స్ కావలెను.

■ విజయవాడలోని ఒక ప్రముఖ చర్చికి కీ బోర్డు ప్లే చేయగలిగే వర్షిప్ లీడర్ కావలెను. దైవ అనుభవము, మంచి నడవడిక మరియు పరిశుద్ధాత్మ నడిపింపు కలిగిన వారికి ప్రాధాన్యత. ✆ 94929 79957

■ రూ. 100/- ధర గల మా ప్రొడక్ట్ మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులు కావలెను. వయస్సు 20 సం. నుండి 40 సం. లోపు. D.A + శాలరీ రూ. 9 వేలు నుండి రూ. 50 వేలు. ✆ 83175 28192

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (హైదరాబాద్ బ్రాంచ్) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు / పేషంట్ల సేవకు వంట/ ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్. భో+ వసతి +జీతం: 16-22000/- ఏజెంట్లకు 5 వేలు కమీషన్. ✆ 91332 71122, 95534 61177

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (విజయవాడ బ్రాంచ్) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు / పేషంట్ల సేవకు వంట/ ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్. భో+ వసతి +జీతం: 16-22000/- ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 95420 47788, 92814 52843

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, బోస్ట్ డ్రైవర్స్-3, హెల్పర్లు-5, 30 సం.లోపు జీ: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 91771 77244

■ 8K న్యూస్ appలో వర్క్ చేయడానికి న్యూస్ మీద అవగాహన ఉన్న తెలుగు టైపింగ్ వచ్చిన వాళ్ళు యాంకర్స్. Backend వర్క్ చేయడానికి కం॥ నాలెడ్జి ఉన్నవారు కావలెను. Cont: 77999 88337

■ మేల్ ఆఫీస్ అసిస్టెంట్-1 పోస్ట్ & లేడీ టెలీ కాలర్స్ - 10 పోస్ట్. ప్రముఖ ఆఫీస్ నందు పని చేయుటకు కావలెను. జీతం + ఇన్సెంటివ్స్ కలవు. Qlf : 10th/ ఇంటర్, కంప్యూటర్ నాలెడ్జి తప్పనిసరి. జాబ్ లోకేషన్: విజయవాడ ✆ 99124 21589, 99669 88544

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థకు పార్ట్/ ఫుల్ టైమ్ టీమ్ లీడర్స్, మార్కెటింగ్ పర్సన్స్, డిజిటల్ మార్కెటింగ్ వచ్చినవారు కావలెను. సంప్ర ✆ 84999 40666, 84999 50666

■ బుక్ వర్క్ నందు పనిచేయుటకు (ప్రూఫ్ రీడర్స్) DTP ఆపరేటర్స్, లేడీ టెలికాలర్స్ కావలెను. ఆసక్తి గల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటాతో సంప్రదించగలరు. 8550483720

■ కష్టపెట్టని కాని VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంట వారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15 వేలు - 40వేలు.ఫ్రీ రూం+భోజనం.HYD.8317512185

■ Wanted Electrical Field Electrician, ELE-ITI / Diploma. Priority to Exp. Bhavani Technologies, Vijayawada. Ph:9618342061, 9885922822

■ కృష్ణా జిల్లా, రాజధాని అమరావతి ప్రాంతంలో బీడీల డిస్ట్రిబ్యూటర్గా నియమింపబడుటకు వాలంటీర్లుగా పనిచేసినవారు (Male) కావలెను. ఫోన్: 9490742290, 7013621199

■ Wanted a Male with Degree or PG to Work in a Ngo. Email Resume ravisow74@gmail.com

■ విజయవాడ, గుంటూరులలోని Zepto కంపెనీలో వర్క్‌చేయుటకు డెలివరి బాయ్స్ కావలెను, బైక్ ఖచ్చితంగా ఉండవలెను. ✆ 81255 12079

■ వరంగల్‌లో హాస్టల్‌లో వంట చేయుటకు భార్యాభర్తలు కావలెను. వసతి కల్పించబడును. సెల్: 8074465708, 9849038142.



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కూటమి నేతల బరి తెగింపు

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్



లబ్బీపేట(విజయవాడతూర్పు): సంక్రాంతి సంబరాల పేరుతో కోడి పందేలు, కేశినో వంటివి నిర్వహించి అక్రమ సంపాదనకు కూటమి నేతలు బరి తెగించారని వైఎస్సార్‌సీపీ ఎన్టీఆర్‌జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ ఆరోపించారు. విజయవాడ తూర్పు నియోజకవ పరిధిలోని నగరం నడిబొడ్డున ఉన్న దేవదాయశాఖ స్థలంలో సైతం కోడి పందేలు వేసేందుకు నిస్సిగ్గుగా సిద్ధమైనట్లు ఆయన మండిపడ్డారు. గుణదలలోని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో దేవినేని అవినాష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సంతోషంగా పండుగ చేసుకునే స్థితిలో లేరన్నారు. సంక్షేమ పథకాలన్నీ నిలిచిపోవడంతోపాటు, సరుకుల ధరలు, కరెంటు ఛార్జీలను కూటమి ప్రభుత్వం పెంచడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

కాని డబ్బుల కోసం కూటమి నాయకులు నీచంగా ప్రవర్తిస్తున్నట్లు విమర్శించారు. పేకాట నిర్వహించేందుకు సిద్ధమైనవారి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేయడంతోపాటు, కోడి పందేలు చూసేందుకు వచ్చే వారివద్ద నుంచి కూడా వాహనాల పార్కింగ్ రూపంలో అధికమొత్తంలో డబ్బులు దండుకునేందుకు రంగం సిద్ధంచేస్తున్నారని ఎద్దేవా చేశారు. హైకోర్టు ఆదేశాలు ఉన్నా, పోలీసులు హెచ్చరిస్తున్న పట్టించుకోకుండా దేవదాయశాఖ భూముల్లో సైతం కోడిపందేల నిర్వహణకు పూనుకోవడం తగదన్నారు. నందిగాయ, జగ్గయ్యపేట ప్రాంతాల్లో కేశినో ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఏమీ జరగకపోయినా తప్పుడు ప్రచారాలు చేశారని మండిపడ్డారు. కూటమి పాలనలో సాధారణ ప్రజలకు పండుగ దూరం చేశారని, సీఎం చంద్రబాబును గెలిపించినందుకు ప్రజలు ఎంతో బాధపడుతున్నారని పేర్కొన్నారు.

అవినీతి సొమ్ముకు పోటీ..

కూటమి నేతలు అవినీతి సొమ్ముకోసం పోటీ పడుతున్నారని అవినాష్ ఎద్దేవా చేశారు. మైలవరంలో ఇసుక మాఫియా రాజ్యమేలుతుందన్నారు. ఇసుకమాఫియాపై రాబోయే రోజుల్లో పోరాటం చేస్తామన్నారు. కోడి పందేలు నిర్వహించే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తనకు ఊహ తెలిసిన తర్వాత తిరుమలలో తొక్కిసలాట జరిగినట్లు వినలేదని, చంద్రబాబు ప్రభుత్వ వైఫల్యం కారణంగా తిరుమలలో జరిగిన తొక్కిసలాటను సైతం మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై నెట్టేందుకు కూటమి నేతలు యత్నిస్తుండటం హాస్యాస్పదమని పేర్కొన్నారు. తొక్కిసలాటకు గత ప్రభుత్వంలో పెట్టిన టోకెన్ వ్యవస్థే కారణమని చెబుతున్న కూటమి నాయకులు, మరి గత ప్రభుత్వ హయాంలో ఎందుకు ఎటువంటి ప్రమాదాలు జరగలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ సంఘటనా స్థలానికి వెళ్లడం ద్వారా బాధితులకు ఒరిగిందేమి లేదన్నారు. ఇకనైనా రాష్ట్రప్రభుత్వం స్పందించి మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని వైఎస్సార్ సీపీ డిమాండ్ చేస్తోందని ఆయన వివరించారు .

ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత



సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

జగ్గయ్యపేటఅర్బన్: అనారోగ్యంతో బాధపడుతూ నిస్సహాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిది అని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) అన్నారు. పట్టణంలోని తొర్రగుంటపాలెంకు చెందిన దెందుకూరి సతీష్‌కు రూ.89,519, ఆర్టీసీ కాలనీకి చెందిన ముద్ర శ్రీహరికి రూ.50,250, పెనుగంచిప్రోలు మండలం కొణకంచి గ్రామానికి చెందిన బొల్లెపోగు జస్మితకు రూ.30,843, పేట మండలం అగ్రహారం గ్రామానికి చెందిన తేలుకుంట్ల ఐతంరాజుకు రూ.51,250 ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సహాయం మంజూరయ్యాయి. ఎమ్మెల్యే తాతయ్య శనివారం తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడుకు, ఎమ్మెల్యే తాతయ్యకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

రియల్ ఎస్టేట్స్ | ఆటోమొబైల్స్ | టెక్స్‌టైల్స్ | హాస్పిటల్స్
ఫర్నీచర్ షోరూమ్స్ | స్కూల్ & కాలేజెస్ | విదేశీ & హార్డ్‌వేర్ | ఈవెంట్స్
జ్యువెలరీస్ | హోటల్స్ | స్వీట్స్ & బేకరీస్ | ఎగ్జిబిషన్ సేల్స్

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

✆ 99122 25442

విజయవాడ,1 టౌన్, భవానీపురం	9010210386	ఉయ్యూరు - 9010577706	మైలవరం - 9010223734
2 టౌన్, గాంధీనగర్	9010201611	అవనిగడ్డ - 7995566983	నందిగామ - 7995092114
మొగల్రాజపురం, బందరు రోడ్డు	9010131135	గుడివాడ - 9951602865	జగ్గయ్యపేట - 9912220547
పటమట, పెనమలూరు	9912220539	పెడన - 9912220543	మచిలీపట్నం - 9912220543
		నూజివీడు - 9912220544	కైకలూరు - 9951602985
		గన్నవరం - 9010210382	తిరువూరు - 9951020399

సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే



పెనుగంచిప్రోలు: మండల కేంద్రం పెనుగంచిప్రోలులో శనివారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రూ.1.20 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లను, స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) ప్రారంభించారు. అనంతరం గోకులం షెడ్లను కూడా ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, ఎంపీడీఓ జి.శ్రీను, ఏపీఓ తిరుపతయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు చింతల సీతారామయ్య, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కాకాని శ్రీనివాసరావు, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో సంక్రాంతి సంబరాలు

నందిగామటౌన్: సంక్రాంతి పండుగ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకని సీడీపీవో భాగ్యరేణుక అన్నారు. మండలంలోని లింగాలపాడు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు. అనంతరం చిన్నారులకు భోగిపండ్లు పోసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంకట్రావమ్మ, అంగనవాడీ కార్యకర్తలు శ్రీలక్ష్మీ, మమతకుమారి, రత్నమాల తదితరులు పాల్గొన్నారు.

అపూర్వ సమ్మేళనం

- నాలుగు దశాబ్దాల తర్వాత కలయిక
- భావోద్వేగ భరితులైన వైనం
- ఆత్మీయంగా పలకరింపులు
- తీపి జ్ఞాపకాల పలవరింతలు
- జుజ్జూరు హైస్కూల్లో సందడి చేసిన పూర్వ విద్యార్థులు

వీరులపాడు: మండలంలోని జుజ్జూరు గ్రామంలో 1983–84వ విద్యా సంవత్సరం విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహించారు. నాలుగు దశాబ్దాల తరువాత ఒకచోట చేరిన విద్యార్థులు కబుర్లు, ఆటపాటలతో సందడి చేశారు. ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ చదువుకున్న తరగతి గదులను చూసుకుని భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి వారితో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఆనాటి ఉపాధ్యాయులు మేడికొండూరు నందకుమార్, జిల్లేపల్లి స్వామి, మద్దూరి సోమయాజులు, షేక్ నాగులు, సరిమళ్ల సుధారాణి, అరికట్ల వెంకటేశ్వరరావు, వేమిరెడ్డి నాగిరెడ్డి, నరాల రమణారెడ్డి, వేముల వెంకట నారాయణ, తేళ్లూరి లక్ష్మీనరసమ్మ, మోగులూరి ప్రభావతి, షేక్ రెహమాన్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



అలనాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

జగ్గయ్యపేటఅర్బన్: పట్టణంలోని శ్రీవెంకటేశ్వర విద్యానికేతన్ స్కూల్‌లో 1998–99 వ సంవత్సరం 10 వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం ఆనందోత్సాహాల మధ్య జరిగింది. ఈ సందర్భంగా శ్రీవెంకటేశ్వర విద్యానికేతన్‌లో 25 ఏళ్ల క్రితం చదువుకున్న విద్యార్థులు తాము కలుసుకుని ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. కుశల ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులను సన్మానించారు.



శ్రీవెంకటేశ్వర విద్యానికేతన్ స్కూల్ పూర్వ విద్యార్థులు

నిత్యాన్నదానానికి విరాళం

వేదాద్రి(జగ్గయ్యపేట): గ్రామంలో ఉన్న యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారికి శనివారం పలువురు భక్తులు విరాళమందించారని ఆలయ ఈవో సురేష్‌బాబు తెలిపారు. కంచికచర్లకు చెందిన తుపాకుల కేశవరావు రూ.5,116, కోనసీమ జిల్లాకు చెందిన ముత్యాల పద్మ రూ. 5,116 విరాళంగా అందించారన్నారు. దాతలకు స్వామి వారి శేష వస్త్రం, ప్రసాదాలు అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

నందిగామటౌన్: మండలంలోని మునగచర్ల గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. సేకరించిన సమాచారం మేరకు మండలంలోని కొణతమాత్మకూరు గ్రామానికి చెందిన కనకపూడి ఏసుపాదం ఆటోలో ఓ దినపత్రిక పేపర్ కట్టలను దించి తిరిగి వస్తుండగా విజయవాడ వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో అతనికి తీవ్ర గాయాలవటంతో 108లో ప్రభుత్వాస్పత్రికి తరలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మామిడితోటల్లో జూద క్రీడకు భారీ ఏర్పాట్లు

పెనుగంచిప్రోలు:సంక్రాంతి పర్వదినం సందర్భంగా మునేరు అవతల మామిడి తోటల్లో పేకాట నిర్వహణకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. తోటల్లో టెంట్లు, లైటింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు. తోటల్లో దుమ్ము లేవకుండా నీళ్లు చల్లుతున్నారు. విజయవాడకు చెందిన వారు భారీ ఎత్తున ఈ పందేల నిర్వహణ చేస్తున్నారని, అందుకే గతంలో ఎన్నడూ లేనివిధంగా గదులు ముందస్తు బుకింగ్ చేయటంతో పాటు ఫంక్షన్ హాల్స్ అన్నీ కూడా బుకింగ్ అయినట్లు చెబుతున్నారు. పోలీస్, రెవెన్యూ అధికారులు ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకూడదని పదేపదే ప్రచారాలు నిర్వహిస్తున్నా కూటమి నాయకులు మాత్రం వాటిని ఏమాత్రం ఖాతరు చేయకుండా పందేలు, జూదాల నిర్వహణకు సమాయత్తం అయ్యారు.



మామిడి తోటల్లో ఏర్పాటుచేసిన టెంట్లు

చిల్లకల్లు టోల్‌ప్లాజా వద్ద వాహనాల బారులు



చిల్లకల్లు టోల్‌ప్లాజా వద్ద బారులు తీరిన వాహనాలు

చిల్లకల్లు(జగ్గయ్యపేట): సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలోని చిల్లకల్లు టోల్‌ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. తెలంగాణలోని ఆయా ప్రాంతాలలో ఉద్యోగ రీత్యా స్థిరపడిన రాష్ట్రానికి చెందిన వారు పండుగ సెలవులు కావటంతో హైదరాబాద్ నుంచి రాష్ట్రంలోని స్వగ్రామాలకు బయలుదేరారు. దీంతో టోల్‌ప్లాజా వద్ద వందలాది కారులు బారులు తీరాయి. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వందల సంఖ్యలో వాహనాలు రాష్ట్రానికి వచ్చాయి.



నయా వాణిజ్య కూడలి నందిగామ

- రోజురోజుకు విస్తరిస్తున్న వ్యాపారాలు..
- విద్య, వైద్య రంగాలలో సైతం ముందడుగు..

నందిగామటౌన్: నందిగామ వస్త్ర, వ్యాపార, వాణిజ్య రంగాలతో పాటు విద్య, వైద్య రంగాల్లో సైతం అభివృద్ధి పథంలో సాగుతోంది. గడిచిన ఐదారేళ్లలో పశ్చిమకృష్ణాలో విజయవాడ తరువాత ప్రధానమైన వాణిజ్య స్థావరంగా నందిగామ అభివృద్ధి చెందింది. ముఖ్యంగా 65వ నంబరు జాతీయ రహదారి నందిగామ నుంచి వెళ్తుండటంతో పట్టణం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. విద్య, వైద్యం, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగం, హోటళ్లు, జ్యూయలరీ, కల్యాణ మండపాలు, లారీ ట్రాన్స్‌పోర్టు తదితర వ్యాపారాలు పెద్ద ఎత్తున సాగుతున్నాయి.

వైద్య రంగానికి పెట్టింది పేరుగా..

గతంలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందాలంటే విజయవాడ తప్ప మరో అవకాశం లేదు. నందిగామ నుంచి 50 కి.మీల దూరంలో ఉన్న విజయవాడకు వెళ్లేలోగా ఎలాంటి పరిస్థితులు చూడాల్సి వస్తుందో అర్థం కాని పరిస్థితి. ప్రస్తుతం పట్టణంలోని సంజీవని, సాయిసమీర హాస్పిటల్, స్వర కెఎంఆర్, రూప నర్సింగ్ హోం, మదర్ థెరిస్సా, శ్రీ వెంకటేశ్వర తదితర 20కి పైగా ప్రముఖ ఆస్పత్రులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వైద్య సేవలందిస్తున్నాయి. చిన్నపిల్లల ఆస్పత్రులు సైతం లెక్కకు మించి ఉండటంతో వైద్యానికి మరో చోటికి వెళ్లే అవసరం లేకుండా పోయింది. అత్యంత ఖరీదైన అల్ట్రాసౌండ్, సీటీ స్కాన్ సౌకర్యాలు సైతం అందుబాటులోకి వచ్చాయి.



శ్రీఅక్షర జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల



ఆంధ్రా జ్యూయలరీ



సంజీవని హాస్పిటల్



దౌలాస్ అకాడమీ



జీఎంఆర్ షాపింగ్ మాల్

విద్యలో విజయవాడతో పోటీ

విద్యా రంగంలో నందిగామ విజయవాడతో పోటీ పడుతోంది. ఒకప్పుడు విద్యలో మేటిగా ఉన్న జగ్గయ్యపేట, ఇబ్రహీంపట్నంలను అధిగమించి విజయవాడతో పోటీ స్థాయికి నందిగామ ఎదిగింది. శ్రీచైతన్య, నారాయణ, భాష్యం, విజయవాడ గౌతమ్, నెల్లూరు గౌతమ్, కాకతీయ అపోలో, శ్రీ అక్షర, దీక్ష, దూలాస్, జీడీఎంఎం, ఎంఆర్ఆర్, డీవీఆర్, మరియా నివాస్‌లతో పాటు 65కు పైగా ప్రముఖ విద్యా సంస్థలు నెలకొన్నాయి.

నూతన వ్యాపార కూడలిగా సీఎం రోడ్డు

నందిగామలోని గాంధీ సెంటర్, మెయిన్ బజార్‌లతో పాటు ఎన్టీఆర్ రోడ్డు (సీఎం రోడ్డు) వ్యాపార, వాణిజ్య సముదాయాలకు నిలయంగా మారాయి. ప్రతి రోజు రూ.కోట్లలో వ్యాపారం జరుగుతుంటుంది. గతంలో గాంధీ సెంటరు మాత్రమే వ్యాపార కూడలిగా ఉండేది. కానీ గడిచిన ఐదేళ్లలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, శాసన మండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్ అత్యంత ఇరుకు రోడ్డుగా పేరున్న సీఎం రోడ్డును విస్తరించి అభివృద్ధి చేయటంతో గాంధీ సెంటరును సైతం తలదన్నేలా సీఎం రోడ్డులో వ్యాపారాలు సాగుతున్నాయి.

విస్తరిస్తున్న అభివృద్ధి..

నందిగామకు చుట్టుపక్కల ఆటో మొబైల్స్‌తో పాటు పలు కంపెనీలకు చెందిన ద్విచక్ర, ఆటో, కారు, ట్రాక్టర్ షోరూంలు తమ కార్యకలాపాలను సాగిస్తున్నాయి.

నాణ్యమైన వైద్య సేవలందిస్తున్నాం



పట్టణంతో పాటు పరిసర ప్రాంత గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందిస్తున్నాం. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందించటమే లక్ష్యంగా కృషి చేస్తున్నాం. అన్ని రకాల వైద్య సదుపాయాలు ఒకే చోట కల్పిస్తున్నాం.

– బొగ్గవరపు దివ్య, వైద్యురాలు

విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నాం



దూలాస్ ట్రస్ట్ తరఫున విద్య, వైద్యంతో పాటు నిరుద్యోగ యువత, మహిళలు స్వశక్తిపై ఎదిగేలా స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాం. రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేలా ముందుకు సాగుతున్నాం.

– పగిడిపల్లి దేవసహాయం, దూలాస్ ట్రస్ట్ ప్రతినిధి

















